గోల్డెన్ శారీలో మెరిసిన శ్రియా శరణ్

హీరోయిన్ శ్రియా శరణ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఒకప్పుడు శ్రియా శరణ్ కు టాలీవుడ్ లో హీరోయిన్ గా తిరుగులేదు. చిరంజీవి సహా టాప్ హీరోలందరితోనూ సినిమాలు చేసింది. తెలుగు సినిమాలను ఊపు ఊపేసింది. శ్రియా శరణ్ `ఇష్టం` చిత్రంతో హీరోయిన్గా టాలీవుడ్‌కి పరిచయం అయ్యింది. `సంతోషం` మూవీతో బ్రేక్ అందుకుంది. ఆ తర్వాత భారీ ఆఫర్లు అందుకుంది. `చెన్నకేశవరెడ్డి`తో బిగ్ బ్రేక్ అందుకుంది. `నువ్వే నువ్వే` ఆమెకి మరో బిగ్ హిట్ ఇచ్చింది. దీంతో అటు సీనియర్లు, జూనియర్లతో కలిసి నటించింది. `నీకు నేను నాకు నువ్వు`, `ఠాగూర్`, `ఎలా చెప్పాను`, `నేనున్నాను`, `నీ మనసు నాకు తెలుసు`, `అర్జున్`, `బాలు`, `నా అల్లుడు`, `సదా నీ సేవలో`, `సోగ్గాడు`, `సుభాష్ చంద్రబోస్`, `ఛత్రపతి`, `భగీరథ`, `మున్నా`, `డాను శీను` వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. తిరుగులేని స్టార్ హీరోయిన్‌గా రాణించింది. చివర్లో శ్రియా నటించిన సినిమాలు పెద్దగా ఆడలేదు. అదే సమయంలో పెద్ద ఆఫర్లు లేవు. దీంతో క్రమంగా డౌన్ అయ్యింది. అదే సమయంలో ఆమె ప్రేమలో పడింది. ఆండ్రీ కోచ్చీవ్‌తో ప్రేమాయణం సాగించింది. ఆ తర్వాత 2018లో పెళ్లి చేసుకుంది. వీరికి కూతురు జన్మించింది. ఆమెకి రాధా అని పేరు పెట్టడం విశేషం. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రియా.. ఆ మధ్య `మిరాయ్`లో మెరిసింది. ఇప్పుడు తమిళంలో, హిందీలో సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. సెకండ్ ఇన్నింగ్స్ లో క్యారెక్టర్స్ తో అలరించేందుకు వస్తోంది శ్రియా.. కుర్ర హీరోయిన్‌లతో సమానంగా అందాలను ఆరబోస్తోన్న సీనియర్ హీరోయిన్. వెండితెరపై తనకంటూ ప్రత్యకత తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ చూడడానికి అమాయకంగా కనిపిస్తూ అభిమానుల మనసులను తన అందచందాలతో కొల్లగొడుతూనే ఉంది. పెళ్ళి తర్వాత కూడా ఈమె అందాల ఆరబోతతో పిచ్చెక్కిస్తూనే ఉంది. తాజాగా ఇప్పుడు కూడా ఇదే చేసింది శ్రియ.మిరాయ్ లో హీరో తల్లిగా అదిరిపోయే క్యారెక్టర్ ప్లే చేసింది. విదేశీ క్రీడాకారుడిని పెళ్లి చేసుకుని, ఓ పాపకు తల్లి అయినప్పటికీ ఆమె అందం ఏ మాత్రం మారలేదు. తాజాగా శ్రియ ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోషూట్ నెట్టింట తెగ వైరలవుతోంది. ఈ ఫోటోల్లో స్పెషల్ డిజైనర్ శారీ, దానికి గోల్డ్ కలర్ డిజైనర్ బ్లౌజ్, బ్రెడిషనల్ జ్యువెలరీతో సింపుల్ గా కనిపిస్తూనే రిచ్ లుక్ లో ఆకట్టుకుంది. ఈ ఫోటోల్లో శ్రియా అందాన్ని చూసి నెటిజన్లు ఫిదా అవుతూ వాటికి లైకుల వర్షం కురిపిస్తున్నారు.



కంఫర్ట్ జోన్ దాటితేనే అసలైన విజయం..

యంగ్ బ్యూటీ కయ్యదు లోహర్ వరుస ప్రాజెక్ట్స్ తో ఫుల్ బిజీ అయిపోయారు. సూర్య-48 మూవీతో పాటు 'మంజునథి'లోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో పలు విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా, ట్రావెల్ వ్లాగర్ ఇవాపై తనకున్న ప్రత్యేకమైన అభిమానాన్ని, గౌరవాన్ని ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా తెలియజేశారు. "ఇంటర్నెట్ నాకు చేసిన ఉత్తమమైన పనులలో ఒకటి ఇవా జుబెక్‌ను పరిచయం చేయడం. మీ స్ఫూర్తి, మీ ధైర్యం, మీరు ప్రవర్తించే తీరు నాకు చాలా ఇష్టం. జీవితాన్ని ఎంచుకోవడానికి మిమ్మల్ని చూసి నేను చాలా నేర్చుకున్నాను. ఇంకా సాహసోపేతంగా ఉండటానికి, నా సౌకర్యవంతమైన పరిధి నుండి బయటకు రావడానికి మీరు నాకు స్ఫూర్తినిచ్చారు. కంఫర్ట్ జోన్ దాటితేనే అసలైన విజయం వస్తుందని అర్థమయ్యేలా చేశారు. ఆమె నన్ను ఈ ప్రపంచాన్ని మరింత చూడాలని, జీవితాన్ని అనుభవించాలని కోరుకునేలా చేస్తున్నారు. కొంచెం నిర్భయంగా ఎప్పటికైనా మీతో కలిసి ఒక సాహసయాత్రకు వెళ్లి, మీ ప్రపంచాన్ని కొంతైనా స్వయంగా అనుభవించే అవకాశం నాకు లభిస్తుందని ఆశిస్తున్నాను. అది నా డ్రీమ్" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.



రానా నిర్మాణంలో రవిబాబు - కంగనా రనౌత్ హారర్ మూవీ..

టాలీవుడ్ స్టార్ రానా దగ్గుబాటి ఒక క్రేజీ సర్‌ప్రైజ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. డిఫరెంట్, హారర్ సినిమాలతో పేరుగాంచిన తెలుగు నటుడు, దర్శకుడు రవిబాబు దర్శకత్వంలో తాను 'స్కేరీ పిక్చర్' అనే హారర్ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు తెలిపారు. ఇక ఈ విషయాన్ని కంగనా రనౌత్ స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అధికారికంగా వెల్లడించింది. హారర్‌కాన్ ఈవెంట్‌లో రానా మాట్లాడిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తెలుగులో ఎన్నో విజయవంతమైన హారర్ సినిమాలను అందించిన రవిబాబుకి హిందీలో ఇది తొలి చిత్రమని రానా తెలిపారు. ఈ వేదికపైనే సినిమా టైటిల్‌ను మొదటిసారిగా రివీల్ చేస్తున్నామని, హిందీ మీడియాకు కూడా ఈ సమాచారం ముందుగా ఇవ్వలేదని రానా పేర్కొన్నారు. రానా దగ్గుబాటి ప్రొడక్షన్ వాల్యూస్, రవిబాబు మేకింగ్ స్టైల్, కంగనా రనౌత్ పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్ కాంబినేషన్‌లో రాబోతున్న ఈ 'స్కేరీ పిక్చర్' బాలీవుడ్‌తో పాటు సౌత్ ఆడియన్స్‌లోనూ భారీ అంచనాలను పెంచేసింది.



చిరంజీవి క్లాప్‌తో అట్టహాసంగా ప్రారంభమైన సుకుమార్ - రామ్ చరణ్ సినిమా

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించిన 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'RC17'. మెగా ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న.. పూజా కార్యక్రమాలు నేడు సినీ ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ గ్రాండ్ ఓపెనింగ్ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్వయంగా క్లాప్ కొట్టి ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. RC17 ప్రయాణం 'మెగా క్లాప్'తో మొదలైందంటూ మేకర్స్ ఓ వీడియోను కూడా షేర్ చేశారు. అయితే ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా అత్యుత్తమ నిర్మాణ విలువలతో తెరకెక్కిస్తున్నాయి. పూజా కార్యక్రమాలు పూర్తి కావడంతో, త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలుకానుంది. అయితే చిత్రంలో రామ్ చరణ్ సరసన నటించే హీరోయిన్ ఎవరనే దానిపై మేకర్స్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయకుండా సస్పెన్స్ మెయింటైన్ చేస్తున్నారు. దీంతో ప్రేక్షకుల్లో భారీ హైప్ క్రియేట్ అయింది.



బాలయ్యతో తలపడబోతున్న మంచు మనోజ్..



టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ హీరోగానే కాకుండా నెగెటివ్ షేడ్స్ ఉన్న పవర్‌ఫుల్ విలన్ పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన నెగెటివ్ పాత్రలో నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'దాదా' పై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 1980ల నాటి ముంబై మాఫియా నేపథ్యంలో పక్కా గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. నటసింహం నందమూరి బాలకృష్ణ, స్టార్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం.. ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో మంచు మనోజ్ జాయిన్ కాబోతున్నారు. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ప్రత్యేక సెట్‌లో క్లైమాక్స్‌కి సంబంధించిన అత్యంత కీలకమైన యాక్షన్ సీన్స్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. బాలకృష్ణ, మంచు మనోజ్ మధ్య వచ్చే ఈ హైవోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ థియేటర్లలో ప్రేక్షకులకు మైండ్ బ్లాకింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుందని టాక్.

నవ్వులు.. భావోద్వేగాల శ్రీరామచంద్ర



ఒక ప్రశాంతమైన గ్రామంలో ఓ అబ్బాయికి కలిగిన అమాయకపు ప్రేమ కొన్ని వింత సంఘటనలకు దారితీసే కథ 'సు ఫ్రమ్ సో'. గతేడాది విడుదలైన ఈ చిత్రం విశేష ప్రేక్షకాదరణ పొందింది. ఈ సినిమాతోనే తెలుగు సినీప్రియులకు చేరువయ్యారు షనీల్ గౌతమ్. ఇప్పుడాయన ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 'శ్రీరామచంద్ర'. చంద్రమోహన్ దర్శకత్వంలో బి.కె.గంగాధర్ నిర్మిస్తున్నారు. ప్రకాశ్ తుమినాడ్, దీపక్ రాయ్ పనాజి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా 'నవ్వులు, భావోద్వేగాలతో కలిసే చోటు..' అనే క్యాప్షన్‌తో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తూ సామాజిక మాధ్యమాల వేదికగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు షనీల్. ఈ పోస్టర్‌లో కొంతమంది వ్యక్తులు కారు తోస్తుంటే షనీల్ మాత్రం దాని మీద కూర్చొని కింద పడిపోతానేమోనని భయపడుతూ కనిపించిన తీరు ప్రేక్షకులను వినోదభరితంగా ఆకట్టుకుంది.

ఆ పొరపాటుతో నా పేరు మారింది!



ఇప్పుడు దక్షిణాదిలో స్టార్ నాయికగా మెరుపులు మెరిపిస్తున్నారు నటి మమితా బైజు. ఇటీవలే 'విశ్వనాథ్ అండ్ సన్స్', 'బెల్లెహోమ్ కుటుంబం యూనిట్' చిత్రాలతో భారీ విజయాలందుకుని జోరుమీదున్నారు. ఆమె ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన పేరు వెనకున్న ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. మమిత అనేది తన అసలు పేరు కాదని.. ఓ పొరపాటు వల్ల అసలు పేరు మారిపోయి ఈ పేరు స్థిరపడిందని వెల్లడించారు.''నేను పుట్టినప్పుడు నాకు మా అమ్మానాన్న పెట్టిన పేరు నమిత. కాకపోతే నా బర్త్ సర్టిఫికెట్‌లో నా పేరుని మమిత అని తప్పుగా టైప్ చేశారు. ఆ విషయాన్ని మా వాళ్లు నాలుగైదేళ్ల వరకు చూసుకోలేదు. చివరికి నన్ను స్కూల్‌లో జాయిన్ చేసినప్పుడు సర్టిఫికెట్‌లో పేరు చూసి షాక్ అయ్యారు. కాకపోతే అప్పటికే చాలా ఏళ్లు గడిచిపోవడంతో చేసేదేమీ లేక వాళ్లకి ఇష్టం లేకున్నా ఆ పేరునే కొనసాగించారు. అలా నా పేరు నమిత నుంచి మమితగా మారిపోయింది'' అని తన పేరు మార్పు వెనకున్న జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుంది మమిత. ప్రస్తుతం ఆమె తమిళంలో 'ఇరందు వానమ్' సినిమాతో పాటు మలయాళంలో 'హలో డియర్' చిత్రంలో నటిస్తున్నారు.

అలాంటి పరిస్థితుల్లో మనకు మనమే తోడు!

అమ్మాయిలు తమ జీవితంలో జరిగిన కొన్ని చేదు అనుభవాలను బహిరంగంగా పంచుకోవాలని అంటున్నారు కథానాయిక రెజీనా. దీపావళికి ఆమె అగ్రనటి నయనతార ప్రధాన పాత్రలో తెరకెక్కిన సినిమా 'మూకుత్తి అమ్మన్ 2' (తెలుగులో 'మహాశక్తి')తో థియేటర్లలో సందడి చేయనున్నారు. ఇందులో రెజీనా ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో నటించారు. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడారు. "నేను ఈరోజు ఇలా ఉండడానికి నా సమయాన్నంతా నా కోసం కేటాయించుకోవడం.. నన్ను నేను ప్రేమించుకోవడం వల్లే. 2020లో నా ప్రేమ బంధం ముగిసింది. దారుణంగా మోసపోయాను. ఆ బాధ నుంచి కోలుకునే క్రమంలో మానసికంగా చాలా కుంగిపోయాను. కొంతకాలం పాటు అలాంటి బంధాల జోలికి వెళ్లకూడదని నిర్ణయించుకున్నా. ప్రేమ గురించే కాదు, చాలా మంది అమ్మాయిలు తమ జీవితంలో ఏదోక సమయంలో లైంగిక వేధింపులను కూడా ఎదుర్కొని ఉంటారు. దీని గురించి నా స్నేహితులతో చర్చించినప్పుడే.. ఇది అందరికీ ఎదురయ్యే ఒక చేదు అనుభవమని నాకు అర్థమైంది. ఇలాంటి విషయాల్ని అమ్మాయిలు బయటికి చెప్పుకోవాలి. మనకే ఎందుకు ఇలా జరుగుతుందని అనుకోకూడదు. నిందించుకోకూడదు. ఆ బాధ నుంచి బయటపడడానికి అవసరమైన ప్రేమ, ఆప్యాయతలను ఇతరులకంటే ముందుగా మనకు మనమే ఇచ్చుకోవాలి" అని అన్నారు. రెజీనా ప్రస్తుతం తమిళంతోపాటు హిందీలోనూ పలు చిత్రాల్లో నటిస్తున్నారు.



Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. RNI No : TGTEL/25/A1676, Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com